

SRI TV

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం



శుక్రవారం, 05 ఏప్రిల్ 2024

## అవనిగడ్డ అసెంబ్లీ జనసేన అభ్యర్థిగా శ్రీ మండలి బుద్ధ ప్రసాద్



శతఘ్ని న్యూస్: అవనిగడ్డ శాసన సభ స్థానం నుంచి జనసేన అభ్యర్థిగా శ్రీ మండలి బుద్ధప్రసాద్ పేరును పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు ఖరారు చేశారు. గురువారం ఉదయం శ్రీ పవన్ కళ్యాణ్ గారు పార్టీ ముఖ్య నాయకులతో చర్చించారు. తదుపరి శ్రీ బుద్ధ ప్రసాద్ అభ్యర్థిత్వానికి ఆమోదం తెలిపారు. పాలకొండ అసెంబ్లీ స్థానానికి సంబంధించిన అభ్యర్థి పేరుపై రెండు రోజుల్లో నిర్ణయాన్ని ప్రకటిస్తారు. అభ్యర్థిగా ఎవరు ఉండాలనే అంశంపై అభిప్రాయ సేకరణ చేస్తూ పార్టీ నాయకులతో చర్చిస్తున్నారు. రైల్వే కోడూరు స్థానానికి ఇప్పటికే శ్రీ యనమల భాస్కరరావు పేరును ప్రకటించారు. ఈయన అభ్యర్థిత్వంపై సర్వేల్లో సానుకూలత రాలేదు. మిత్ర పక్షమైన తెలుగుదేశం వైపు నుంచి కూడా అనుకూలత లేకపోవడంతో లోతుగా అధ్యయనం చేస్తున్నారు. ఇక్కడ అభ్యర్థిని మార్చాలని నాయకులు తమ అభిప్రాయాలను తెలియచేశారు. కొద్ది గంటల్లో రైల్వే కోడూరు స్థానం అభ్యర్థి మార్పుపై నిర్ణయం తీసుకుంటారు.

## రైల్వే కోడూరు అసెంబ్లీ జనసేన అభ్యర్థిగా అరవ శ్రీధర్



శతఘ్ని న్యూస్: సార్వత్రిక ఎన్నికల్లో రైల్వే కోడూరు శాసనసభ స్థానం నుంచి పోటీ చేసే జనసేన అభ్యర్థిగా శ్రీ అరవ శ్రీధర్ పేరును పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు ఖరారు చేశారు. తొలుత శ్రీ యనమల భాస్కర రావు పేరు ప్రకటించడమైనది. క్షేత్ర స్థాయి నుంచి వచ్చిన నివేదికలు, జిల్లా నాయకుల అభిప్రాయాలను పార్టీ అధ్యక్షులు, ముఖ్య నాయకులు పరిశీలించారు. ఈ స్థానంలో అభ్యర్థిని మార్చాలని నిర్ణయించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా పిఠాపురంలో శ్రీ పవన్ కళ్యాణ్ గారు ఉన్న సమయంలో రైల్వే కోడూరు నియోజక వర్గ జనసేన, తెలుగుదేశం నేతలు కలసి అక్కడి పరిస్థితిని వివరించారు. ఈ క్రమంలో రైల్వే కోడూరు స్థానం జనసేన అభ్యర్థిగా శ్రీ అరవ శ్రీధర్ పేరును ఖరారు చేశారు.

## రఘురామ కృష్ణంరాజుకి ఘనస్వాగతం పలికిన బొలిశెట్టి



శతఘ్ని న్యూస్: తాడేపల్లిగూడెం, జనసేన–తెలుగుదేశం–భారతీయ జనతా పార్టీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి మరియు తాడేపల్లిగూడెం నియోజకవర్గ జనసేనపార్టీ ఇంచార్జ్ బొలిశెట్టి శ్రీనివాస్, తెలుగుదేశం ఇంచార్జ్ వలవల బాబ్జి, నర్సాపురం మాజీ ఎంపీ రఘురామకృష్ణంరాజుని మర్యాదపూర్వకంగా కలిసి ఘనస్వాగం పలకడం జరిగింది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ జనసేన మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు, జనసైనికులు, కార్యకర్తలు, వీరమహిళలు పాల్గొన్నారు.

## బొమ్మిడి నాయకర్ సమక్షంలో జనసేనలో చేరికలు



**రుస్తుంబాదలో జనసేనలో చేరికలు**

శతఘ్ని న్యూస్: నరసాపురం, జనసేన అధినేత్ పవన్ కళ్యాణ్ ఆశయాలు మరియు బొమ్మిడి నాయకర్ నాయకత్వం నచ్చి నరసాపురం నియోజకవర్గం మంగళగుంట పాలెం(రుస్తుంబాద) గ్రామానికి చెందిన వైసీపీ కార్యకర్తలు కడలి వేణు, మూలగుత్తుల శ్రీను, కడలి సాంబశివరావు, అనసూరి చక్రవర్తి, చింతపల్లి శ్రీనివాసు, అనసూరి వెంకట సత్యనారాయణ, కడలి కుసుమకర్, కడలి పెంటయ్య, అనసూరి సూరయ్య, కడలి కొండల స్వామి, అనసూరి శ్రీను, కడలి నాగేంద్ర బాబు, పీతాని బాలు, గుబ్బల కొండలస్వామి, కడలి శ్రీను, కడలి నారాయణస్వామి, కడలి రాంబాబు, అనసూరి వెంకట సాయి, అనసూరి గెదయ్య, దొంగ శేఖర్ బాబు, గుబ్బల సాయి, అనసూరి చంద్రశేఖర్, అనసూరి బాబీ, అనసూరి నాగేంద్రబాబు, గుబ్బల దుర్గాసాయి, కడలి రాంబాబు, పీతాని శివ సత్యనారాయణ, అనసూరి సత్యశివ, అనసూరి బాలాజీ, అనసూరి నరసింహ, కడలి వెంకట ప్రసాద్, బొక్కా సత్యకృష్ణ, అనసూరి సత్యనారాయణ మరియు దాదాపుగా 70 మంది నరసాపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంఛార్జి బొమ్మిడి నాయకర్ సమక్షంలో వైసీపీ నుండి జనసేన పార్టీలో చేరారు. వారందరికీ నాయకర్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో వలవల నాని, ఆకన చంద్రశేఖర్, బందెల రవీంద్ర, గుబ్బల మార్రాజు, తోట నాని, పులి భుజంగరావు, యడ్లపల్లి మహేష్, పొలమూరి నవరత్నం, బందెల వెంకటరత్నం, మండా శ్రీను, కొల్లాబత్తుల సుందర్ బాబు, కప్పల నిఖిల్, బెల్లంకొండ రాంబాబు, యడ్లపల్లి రామారావు, కాకుమళ్ల బాబీ, బందెల కమల్, కందులపాటి బాలాజీ, గ్రంధి నాని మరియు నియోజకవర్గ జనసేన, టీడీపీ, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు, వీరమహిళలు పాల్గొన్నారు.

**కొప్పర్రు గ్రామంలో జనసేనలో చేరికలు**



నరసాపురం, జనసేన పార్టీ సిద్ధాంతాలకు ఆకర్షితులై నరసాపురం నియోజకవర్గం కొప్పర్రు గ్రామం మంగళగుంట పాలెంకు చెందిన వైసీపీ కార్యకర్తలు చింతపల్లి శ్రీనివాసరావు, ఇళ్ళ రాంబాబు, గుబ్బల వెంకటేశ్వర్లు, గుబ్బల కృష్ణాంజనేయులు, చింతపల్లి వెంకటరమణ, పితాని నాగబాబు, రామనాథం ఏసుధానం, పిల్లి శ్రీను, చెల్లబోయిన శంకర్, చింతపల్లి జగదీష్, దొంగ గోవిందరావు, రామనాథం శ్రీనివాసు, పీతాని నాగ దుర్గారావు, చింతపల్లి మనోజ్, పాలా వెంకటేశ్వర్లు, చింతపల్లి సత్యనారాయణ, చింతపల్లి బుల్లి సత్యనారాయణ, దొంగ సూర్యనారాయణ, గుబ్బల బాలాజీ, గుబ్బల రాఘవ్, చింతపల్లి కోటేశ్వరరావు, చెళ్ళబోయిన రాంబాబు, కౌరు పోతురాజు, పితాని సుబ్బారావు మరియు దాదాపుగా 60 మంది నరసాపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంఛార్జి బొమ్మిడి నాయకర్ సమక్షంలో వైసీపీ నుండి జనసేన పార్టీలో చేరారు. వారందరికీ నాయకర్ గారు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో వలవల నాని, ఆకన చంద్రశేఖర్, బందెల రవీంద్ర, గుబ్బల మార్రాజు, తోట నాని, పులి భుజంగరావు, యడ్లపల్లి మహేష్, పొలమూరి నవరత్నం, బందెల వెంకటరత్నం, మండా శ్రీను, కొల్లాబత్తుల సుందర్ బాబు, కప్పల నిఖిల్, బెల్లంకొండ రాంబాబు, యడ్లపల్లి రామారావు, కాకుమళ్ల బాబీ, బందెల కమల్, కందులపాటి బాలాజీ, గ్రంధి నాని నియోజకవర్గ జనసేన, టీడీపీ, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు పాల్గొన్నారు.

## ఏలూరు జనసేన పార్టీలోకి భారీ చేరికలు



శతఘ్ని న్యూస్: ఏలూరు నియోజకవర్గంలోని స్థానిక 28 వ డివిజన్ పరిధిలోని బీడీ కాలనీలో గురువారం సేనాపతి అనిల్ కుమార్ ఆధ్వర్యంలో వైఎస్సార్ పార్టీకి చెందిన సుమారు వందమంది కార్యకర్తలు జనసేన పార్టీలోకి జాయిన్ అవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా అధికార ప్రతినిధి, ఏలూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ రెడ్డి అప్పల నాయుడు, జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ కార్యదర్శి, దెందులూరు నియోజకవర్గ సమన్వయకర్త శ్రీమతి ఘంటసాల వెంకటలక్ష్మి, జనసేన నాయకులు నారా శేషు పాల్గొని నూతనంగా జాయిన్ అయిన వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా రెడ్డి అప్పల నాయుడు మాట్లాడుతూ వైసీపీ చేస్తున్న అరాచకాలు అన్యాయాలు అక్రమాలు దౌర్జన్యాలు తట్టుకోలేక వైసీపీ నుండి కార్యకర్తలు జనసేనలోకి చేరుతున్నారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాలు జనసేన పార్టీ సిద్ధాంతాలు నచ్చి పవన్ కళ్యాణ్ అడుగుజాడల్లో నడవాలని యువత ముందుకు వస్తున్నారని, చేరిన ప్రతి ఒక్కరికీ అభినందనలు తెలియజేశారు. భవిష్యత్తులో మీకు ఏ విధమైన సమస్యలు వచ్చినా జనసేన పార్టీ ఎప్పుడూ అండగా నిలుస్తుందని, చేరిన ప్రతి ఒక్కరికీ అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గ జనసేన టిడిపి బిజెపి పార్టీల కూటమి అభ్యర్థి బడేటి చంటిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక డివిజన్ కార్పోరేటర్ తంగిరాల సురేష్, జనసేన పార్టీ జిల్లా లీగల్ అధ్యక్షులు నిమ్మల జ్యోతి కుమార్, ఏలూరు నగర అధ్యక్షులు నగిరెడ్డి కాశీ నరేష్, ప్రధాన కార్యదర్శి సరిది రాజేష్, కావూరి వాణిశ్రీ తదితరులు పాల్గొన్నారు.

## గిద్దలూరులో ప్రజాగళం నిర్వహించిన ముత్తుముల అశోక్ రెడ్డి



శతఘ్ని న్యూస్: గిద్దలూరు నియోజకవర్గం, బెస్తవారపేట మండలంలో ప్రజాగళం నిర్వహించడం జరిగింది. ఒబినేనిపల్లె, రెట్టపల్లె, చిన్న ఓబినేనిపల్లె, మల్లపురం, కొత్త మళ్లపురం, కలగొట్ల, నేకునాంబాద్, చెట్టిచెర్ల, పూసలపాడు, పందిళ్ళపల్లె, మోక్ష గుండం, ఝబికె పురం గ్రామాలలో ప్రజాగళం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్.డి.ఏ కూటమి అభ్యర్థి ముత్తుముల అశోక్ రెడ్డితో కలిసి జనసేన పార్టీ ఇంఛార్జి బెల్లంకొండ సాయిబాబు, జిల్లా కార్యదర్శి లంకా నరసింహ రావు, సంయుక్త కార్యదర్శి కాల్వ బాల రంగయ్య మండల అధ్యక్షులు ముంతల మధుసుధన్ రెడ్డి, కార్యదర్శి అనిల్, మండలం ప్రధాన కార్యదర్శి దమ్ము తిరుపాలు, కంట రమణ, వెంకట స్వామి, సిద్దం వెంకటేశ్వర్లు, పరశురామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

SRI TV

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

శుక్రవారం, 05 ఏప్రిల్ 2024




## జనసేన చీరాల చేనేత వికాస విభాగ కమిటీ నియామకం





శతఘ్ని న్యూస్: చీరాల, జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆమోదంతో చేనేత వికాస విభాగ చైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు, ఉమ్మడి ప్రకాశం జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్ మరియు ఉమ్మడి ప్రకాశం జిల్లా చేనేత వికాస విభాగ అధ్యక్షులు కర్న కిరణ్ తేజ కలసి చీరాల నియోజకవర్గ చేనేత వికాస విభాగ కమిటీని ఏర్పాటు చేస్తూ అధ్యక్షులుగా బుద్ధి శ్రీహర్షను, ఉపాధ్యక్షురాలుగా బూడిద సౌజన్య, ఉపాధ్యక్షుడిగా బండి నాగరాజు, ప్రధాన కార్యదర్శులుగా గౌరబత్తుని శివ నాగరాజు, నాసిక మహేష్, చల్లా సురేష్, వంకం సురేష్, కార్యదర్శులుగా మాచర్ల నవీన్, బుద్ధి శివ కిరణ్, పృథివీ శ్రీనివాసులు, గుండు నాగబాబు, సంయుక్త కార్యదర్శిగా బిట్ర ప్రసాద్ లను నియమించడం జరిగింది. ఈ సందర్భంగా బుద్ధి శ్రీహర్ష మాట్లాడుతూ తన మీద నమ్మకం ఉంచి ఈ బృహత్తర బాధ్యతలు అందించిన అధ్యక్షులందరికీ ధన్యవాదాలు తెలుపుతూ రాబోయే కాలంలో చేనేత కళాకారులు ఎదుర్కొంటున్న సమస్యలను ఉమ్మడి కూటమిలో భాగంగా చీరాల నియోజకవర్గ టిడిపి అభ్యర్థిగా పోటీ చేస్తున్న మద్దులూరి మాలకొండయ్యతో కలిసి ఆయా సమస్యల పరిష్కారం కొరకు కృషి చేస్తానని చెప్పడం జరిగినది. అలానే ఈ రాబోయే ఎన్నికల్లో జనసేన-బీజేపీ-టీడీపి ఎన్డీఏ కూటమి టీడీపి అభ్యర్థిగా పోటీ చేస్తున్నా మద్దులూరి మాలకొండయ్యకి జనసేన పార్టీ తరపున మరియు చేనేత సామాజిక వర్గాన్ని జాగృతం చేసి పూర్తిగా సహకారలు అందిస్తూ అఖండ మెజారిటీతో గెలిచే విధంగా బలంగా నిర్మాణాత్మకంగా కృషి చేస్తానని చెప్పడం జరిగినది.

## మెట్లకోనేరులో ప్రజాగళం



శతఘ్ని న్యూస్: ఏలూరు, జే బ్రాండ్ మద్యం అమ్మకాల కోసం మద్యం షాపుల వద్ద టీచర్లు, వీఆర్వోలను నిలబెట్టిన జగన్ వారి ద్వారా పెన్షన్ల పంపిణీకి ఎందుకు చర్యలు తీసుకోవడంలేదో రాష్ట్ర ప్రజలకు సమాధానం చెప్పాలని ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గ జనసేన-టీడీపీ-బీజేపీ ఉమ్మడి అభ్యర్థి బడేటి చంటి, ఏలూరు పార్లమెంట్ ఉమ్మడి అభ్యర్థి పుట్టా మహేష్ కుమార్ యాదవ్, జనసేన ఇంఛార్జ్ రెడ్డి అప్పలనాయుడు డిమాండ్ చేశారు. ఏలూరు 48వ డివిజన్ మెట్లకోనేరు వద్ద వినాయక స్వామి గుడి వద్ద నిర్వహించిన ప్రజాగళం సభలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుట్రపూరితంగానే వైసీపీ ప్రభుత్వం ఫెన్షన్లు జాప్యం చేసి, ప్రతిపక్షాలపై నిందలు వేస్తున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.. అయితే ఈ విషయంలో వైసీపీ నేతలు చేస్తోన్న దుష్ప్రచారాలను ప్రజలు మ్మేస్థితిలో లేరన్నారు. అవ్వా, తాతలకు ఇవ్వాల్సిన పెన్షన్ సొమ్మును తమ తాబేదారులకు దొడ్డిదారిన పంచిపెట్టిన జగన్మోహన్ రెడ్డి ఖజానా మొత్తాన్ని ఊడ్చేసి, ఎన్నికలకు ముందు గ్లోబెల్స్ ప్రచారానికి తెరలేపారని వారు మండిపడ్డారు. సచివాలయ సిబ్బంది, సెర్ప్ సిబ్బంది, వీఆర్వోలతో పెన్షన్ పంపిణీకి ఎందుకు చర్యలు తీసుకోలేదో సమాధానం చెప్పాలన్నారు. రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి చేస్తోన్న అరాచకాలను ప్రజలు గమనిస్తున్నారని, సరైన సమయంలో తగిన బుద్ధి చెప్తారని వారు హెచ్చరించారు. కూటమికి వస్తోన్న ప్రజాదరణను చూసి ఓర్వలేక అధికార పార్టీ నాయకులు విష ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. వచ్చే ఎన్నికల్లో ఈవిఎంలోని బటన్ నొక్కి సీఎం జగన్మోహన్ రెడ్డిని ఇంటికి పంపాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాల్లో ఉన్న తెలుగుదేశం పార్టీ నాయకులతో పాటు ఏలూరు జనసేన పార్టీ నగర అధ్యక్షులు నగిరెడ్డి కాశీ నరేష్, రెడ్డి గౌరీ శంకర్, సరిది రాజేష్, వీరంకి పండు, నూకల సాయి, అల్లు సాయి చరణ్, బొత్స మధు, ఎట్రించి ధర్మేంద్ర, పైడి లక్ష్మణరావు, కందుకూరి ఈశ్వరరావు, జనసేన రవి, కలపల్లి కృష్ణ, వీరమహిళలు కావూరి వాణిశ్రీ, కొసనం ప్రమీల, తుమ్మపాల ఉమా దుర్గ, కుర్మా సరళ, గాయత్రి మరియు వివిధ హోదాల్లో ఉన్న తెలుగుదేశం-జనసేన పార్టీ నాయకులు వీర మహిళలు పాల్గొన్నారు.

## కూటమి నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టిన గిడ్డి



శతఘ్ని న్యూస్: పి.గన్నవరం, జనసేన-తెలుగుదేశం-భారతీయ జనతా పార్టీల కూటమి పి.గన్నవరం నియోజకవర్గ నాయకులు కార్యకర్తలతో కలిసి అయినవిల్లి మండలంలోని పొట్టిలంక, కొండుకుదురు గ్రామాలలో కూటమి అసెంబ్లీ అభ్యర్థి గిడ్డి సత్యనారాయణ ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టారు. ఈ మేరకు కూటమి అభ్యర్థిగా అమలాపురం ఎంపీగా పోటీ చేస్తున్న గంటి హరీష్ మాధుర్ కు తెలుగుదేశం పార్టీ గుర్తు అయిన సైకిల్ పై, ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న తనకు జనసేన పార్టీ గుర్తు అయిన గాజు గ్లాసు పై ఓటు వేసి ప్రజలందరూ గెలిపించాలని ఆయన కోరారు. ఆయన నిర్వహించిన ఎన్నికల ప్రచార కార్యక్రమానికి నియోజకవర్గ నలుమూలల నుండి కూటమి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలివచ్చారు. తొలిరోజు నిర్వహించిన ఎన్నికల ప్రచారానికి ప్రజల నుండి విశేష స్పందన లభించింది.

## బర్మా వీధి సాయిబాబా గుడి నందు ప్రత్యేక పూజలు నిర్వహించిన షాజహాన్ బాషా



శతఘ్ని న్యూస్: మదనపల్లె పట్టణం నందు మొదటిసారిగా మదనపల్లి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ శాసనసభ ఉమ్మడి అభ్యర్థి షాజహాన్ బాషా మదనపల్లి టౌన్ 9వ వార్డు మాజీ కౌన్సిలర్ బాబు నాయుడు ఆధ్వర్యంలో బర్మా వీధి సాయిబాబా గుడి నందు ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించి ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యవర్గ కార్యదర్శి రాటకొండ మధుబాబు, మాజీ టౌన్ బ్యాంక్ చైర్మన్ విద్యాసాగర్, మాజీ మున్సిపల్ చైర్మన్ గొడవల శివప్రసాద్, జనసేన పార్టీ చిత్తూరు జిల్లా ఉమ్మడి ప్రధాన కార్యదర్శి జంగాల శివరాం, గంగారపు నవీన్ కుమార్ చౌదరి, రాజంపేట కార్యాలయ కార్యదర్శి పూల మురళి, మోడెం సిద్ధప్ప, మాజీ కౌన్సిలర్లు బాబు నాయుడు, రాటకొండ సోమశేఖర్, రామిశెట్టి నీలకంఠ, ఆంజనేయులు, కప్పల శ్రీరాములు, మైనార్టీ నాయకులు ఎస్ఎం రఫీ దాదా పీర్ సాజిద్ పులిమహాలక్ష్మి, రాధా, నాగమణి జనసేన-తెలుగుదేశం-బిజెపి నాయకులు, కార్యకర్తలు మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు, పెద్ద ఎత్తున వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## వృద్ధులకు, వికలాంగులకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేసిన జనసేన నాయకులు



శతఘ్ని న్యూస్: గుంటూరు, అధికారం కోసం ఎలాంటి అరాచకాలకైనా పాల్పడే వైసీపీ నేతల చూపు ఇప్పుడు వృద్ధులు, వికలాంగులపై పడిందని, పింఛన్ల పంపిణీపై వైసీపీ కుట్ర రాజకీయాలకు తెరతీసి పేదల జీవితాలతో చెలగాటమాడుతుందని జిల్లా జనసేన పార్టీ అధికార ప్రతినిధి ఆళ్ళ హరి ఆవేదన వ్యక్తం చేశారు. పేదల కన్నీళ్లలో వైసీపీ ప్రభుత్వం కొట్టుకుపోవటం ఖాయమని ఆయన అన్నారు. పింఛన్ కోసం సచివాలయాలకు వచ్చిన వృద్ధులకు, వికలాంగులకు జనసేనాని పిలుపుమేరకు గురువారం ఆయన మజ్జిగ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆళ్ళ హరి మాట్లాడుతూ అసలే వేసవికాలం కాలం కావటంతో ఎండలు మండుతున్నాయని ఈ నేపధ్యంలో వైసీపీ నేతలకు కనికరం కూడా లేకుండా దుష్ట రాజకీయాలు చేస్తున్నారని దుయ్యబట్టారు. వృద్ధుల ఉసురు ఊరికే పోదన్నారు. ఖజానాలో ఉన్న డబ్బు మొత్తాన్ని తన అనునాయులకు, బినామీలకు కట్టబెట్టిన జగన్ రెడ్డి సామాజిక పింఛన్ల పంపిణీకి మాత్రం ఇప్పటికీ పూర్తి స్థాయిలో డబ్బు పంపిణీ చేయకపోవడం దుర్మార్గమన్నారు. తన చేతకానితనాన్ని విపక్షాలపై రుద్దాలని చూస్తున్నారని మండిపడ్డారు. జగన్ రెడ్డికి శవ రాజకీయాలు చేయటం వెన్నతో పెట్టిన విద్య అని విమర్శించారు. అయితే శవ రాజకీయాలకు కాలం చెల్లిందన్న వాస్తవాన్ని వైసీపీ నేతలు గ్రహిస్తే మంచిదని హితవు పలికారు. ఉమ్మడి ప్రభుత్వంలో ఏర్పడ్డాక సంపద సృష్టితో మరిన్ని సంక్షేమ పథకాలు అమలచేసేందుకు కృషి జరుగుతుందని ఆళ్ళ హరి అన్నారు. ఈ కార్యక్రమంలో రెల్లి యువనేత సోమి ఉదయ్ కుమార్, 22 వ డివిజన్ అధ్యక్షుడు సయ్యద్ షర్ఫుద్దీన్, నండూరి స్వామి, మహేష్, మస్తాన్ వలి తదితరులు పాల్గొన్నారు.

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

శుక్రవారం, 05 ఏప్రిల్ 2024





## ఇంటింటికీ జనసేన-తెలుగుదేశం-బిజేపీ త్రిశూల వ్యూహం



శతఘ్ని న్యూస్: రాజానగరం, రానున్న ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా జనసేన పార్టీ ఆశయాలు సిద్ధాంతాలు ప్రజలకు చేరువచేస్తూ రాజానగరం నియోజకవర్గంలో కోరుకొండ మండలం బొల్లెద్దుపాలెం గ్రామంలో, ప్రతీ ఇంటికీ తిరుగుతూ ప్రతీ ఒక్కరినీ ఆప్యాయంగా పలకరిస్తూ ప్రజా పరిపాలన తీసుకురావడానికి మన ఆశలకు, ఆకాంక్షలకు వారధి రాజానగరం నియోజకవర్గం అభివృద్ధి చెందడానికి జనసేన-తెలుగుదేశం-బిజెపి పార్టీలు బలపరచిన ఎమ్మెల్యే అభ్యర్థి బత్తుల బలరామకృష్ణని అఖండ మెజారిటీతో గెలిపించండి అని జనసేన పార్టీ వీరమహిళా కమిటీ కో-ఆర్డినేటర్ శ్రీమతి తోట ప్రత్యూషాదేవి, వందనాంబిక అభ్యర్థించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన-తెలుగుదేశం-బిజెపి పార్టీ నాయకులు, జనసైనికులు, కార్యకర్తలు, వీరమహిళలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## రాజానగరం జనసేన పార్టీలో చేరికలు



శతఘ్ని న్యూస్: రాజానగరం నియోజకవర్గం, కోరుకొండ మండలం, కోటి గ్రామానికి చెందిన పలువురు వైస్సార్సీపీ నాయకులు రాజానగరం నియోజకవర్గంలో ప్రస్తుత అధికార పార్టీ నాయకులు చేస్తున్న ఆగడాలు అకృత్యాలు దోపిడీ దౌర్జన్యం దుర్మార్గపు పాలనకు విసుగు చెంది ఎస్సీ సామాజికవర్గ నాయకులు నందూరి మంగరాజు ఆధ్వర్యంలో బర్ల వెంకట్ రావు, అంబటి అబ్బులు, దండింగి రామ లక్ష్మణరావు, అంబటి అచ్చయ్య, అంబటి భీమయ్య, మురారి దేవుళ్ళు, అడపా నాగేశ్వరరావు జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ఆశయాలు సిద్ధాంతాలు నచ్చి రాజానగరం నియోజకవర్గంలో బత్తుల బలరామకృష్ణ అహర్నిశలు పాటుపడుతున్న విధానం అనునిత్యం ప్రజా క్షేమమే లక్ష్యంగా నిత్యం ప్రజలతో ఉంటూ ప్రజలతో మమేకమై వారి కష్ట సుఖాల్లో తోడుగా ఉంటున్న జనసేన తెలుగుదేశం బిజెపి పార్టీల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి బత్తుల బలరామకృష్ణ సమక్షంలో జనసేన పార్టీలో చేరడం జరిగింది. వీరందరికీ జనసేన పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించిన బత్తుల. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు, జనసైనికులు పాల్గొన్నారు.

## ప్రత్తిపాటి గెలుపుతోనే నియోజకవర్గ సమగ్రాభివృద్ధి: పెంటేల బాలాజి



శతఘ్ని న్యూస్: చిలకలూరిపేట, తప్పులు తాను చేస్తూ వాటిని ప్రతిపక్షాలకు ఆపాదించాలని జగన్ మోహన్‌రెడ్డి ప్రయత్నిస్తున్నారని, అవ్వాతాతలను ఇబ్బంది పెట్టి ఇదంతా ప్రతిపక్షాల కుట్ర అని ఆరోపించటం దొంగే దొంగా.. దొంగా అని అరిచినట్లు ఉందని జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి అన్నారు. గురువారం తన కార్యాలయంలో ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ వలంటర్లను పింఛన్ పంపిణీ నుంచి తొలగించాక ప్రత్యామ్నాయ మార్గాలు అన్వేషించి ఇంటివద్దనే పింఛన్ అందజేయాల్సిన తరుణంలో దీన్ని కూడా ఎన్నికల ప్రచారం కోసం వాడుకోవడం జగన్‌కే చెల్లిందన్నారు.

**జగన్ ఆధ్వర్యంలో రాక్షస క్రీడ**

ఎన్నికల కమిషన్, వాలంటీర్లను పింఛన్ల పంపిణీకు దూరంగా ఉంచాలని నిబంధన విధిస్తే దాన్ని రాజకీయం చేశారని, మూడు రోజులైనా పింఛన్లు డబ్బులు పంపించకుండా నీచ రాజకీయాలు చేస్తున్నారని అన్నారు. అవ్వా తాతలతో పాటు అభాగ్యులైన దివ్యాంగులను కూడా రోడ్డుపైకి రప్పించి తన రాక్షస క్రీడ మొదలుపెట్టాడని ఆరోపించారు. టీడీపీ జనసేన బీజేపీ నాయకులు కార్యకర్తలు ఎప్పటికప్పుడు జగన్, జగన్ అనుకూల మీడియా, సోషల్ మీడియాలో చేస్తున్న ప్రచారాలను ఖండించాలని పిలుపు నిచ్చారు.

**ఓటేస్తే గుంటూరు పారిపోయారు**

ఓట్లు వేసిన పాపానికి చిలకలూరిపేట ప్రజలను ఎమ్మెల్యే, రాష్ట్ర మంత్రి విడుదల రజిని నియోజకవర్గాన్ని వదిలివేసి గుంటూరుకు పారిపోయారని, ఇక్కడి ప్రజల కనీస అవసరాలు కూడా తీర్చకుండా గుంటూరు ప్రజలను ఉద్ధరిస్తామని హామీలు ఇస్తున్నారని విమర్శించారు. ఐదేళ్ల పాలనలో అభివృద్ధి కుదేలైందని, చేసిన పనులకు కూడా బిల్లులు చెల్లించలేని దుస్థితిలో ప్రభుత్వం ఉందన్నారు. ఐదేళ్ల కాలంలో చిలకలూరిపేటతో పాటు రాష్ట్రంలోని అనేక ప్రాంతాల్లో గ్రామీణ రోడ్లు మరింత అధ్వాన్నంగా తయారయ్యాయని ఆరోపించారు.


**ప్రత్తిపాటి గెలుపుతోనే నియోజకవర్గ సమగ్రాభివృద్ధి**

ఉమ్మడి కూటమి అభ్యర్థి ప్రత్తిపాటి పుల్లారావు గెలుపుతో నియోజకవర్గంలో పాత రోజులు తిరిగి రానున్నాయని ఆశాభావం వ్యక్తం చేశారు. గతంలో కొనసాగిన అభివృద్ధిని కొనసాగిస్తారని, నియోజకవర్గంలో సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా పాలన కొనసాగనుందని తెలిపారు. నియోజకవర్గంలో నానాటికి తాగునీటి సమస్య తీవ్రమౌతుందని, గ్రామీణ ప్రాంతాల్లో పేదలు సైతం డబ్బులు చెల్లించి తాగునీటిని కొనుగోలు చేయాల్సిన దుస్థితి నెలకొందన్నారు. పట్టణంలో రానున్న రోజుల్లో తాగునీటి ఎద్దడి తీవ్రమయ్యే అవకాశాలు ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. చిలకలూరిపేట

★మున్సిపల్ సానిటరీ వర్కర్లకు వెంటనే జీతాలు ఇవ్వాలి.

మున్సిపాలిటీలో 272 మంది సానిటరీ వర్కర్లకు పనిచేస్తున్నారు వారికి మూడు నెలల నుంచి జీతాలు ఎందుకు ఇవ్వటం లేదని బాలాజి ప్రశ్నించారు, మున్సిపల్ అధికారులు అదే ఔట్సోర్సింగ్ లో పనిచేస్తున్న 80 మందికి మాత్రం జీతాలు ఇచ్చి మిగతా వారికి ఎందుకు ఇవ్వటంలేదు, దీనిపై సత్వరమే అధికారులు స్పందించాలని బాలాజి డిమాండ్ చేసారు.

## ఆమంచి స్వాములును సత్కరించిన బొర్రా



శతఘ్ని న్యూస్: హైదరాబాద్, జనసేన పార్టీ సత్తెనపల్లి నియోజకవర్గ సమన్వయకర్త బొర్రా వెంకట అప్పారావు జనసేన పార్టీ కార్యదర్శి ఆమంచి స్వాములును హైదరాబాద్లో గల విజన్స్ గ్రూప్ సంస్థ కు ఆహ్వానించి వారిని దుశ్శాలువాతో సత్కరించడం జరిగింది.

## చిలకలూరిపేట జనసేనలో చేరికలు

శతఘ్ని న్యూస్: చిలకలూరిపేట నియోజకవర్గం, జనసేన పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త తోట రాజా రమేష్ ఆధ్వర్యంలో గుంటూరు జనసేన పార్టీ జిల్లా కార్యాలయంలో ఉమ్మడి గుంటూరు జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు సమక్షంలో నాగ వీరాంజనేయులు 20 మంది గురువారం జనసేన పార్టీలో చేరటం జరిగింది. వారిని గాదె వెంకటేశ్వరరావు పార్టీ కండువా కప్పి సాధారణంగా ఆహ్వానించడం జరిగింది. గతంలో వీరు అధికార పార్టీ వైసిపి నాయకులుగా వ్యవహరించినవారు. నూతనంగా పార్టీలోకి పలవర్తి సాల్మన్ రాజు, ముత్యాల చిరంజీవి, కుప్పల మణికంఠ, ముత్యాల రామాంజనేయులు, కాసా పవన్ కళ్యాణ్, పొలం చంద్రశేఖర్, రాజు తదితరులు చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కార్యదర్శి షేక్ సుభాని, పట్టణ నాయకులు షేక్ మునీర్ హసన్, ఆముదాల లీలా కిషోర్, కోట సాంబ, తదితరులు పాల్గొన్నారు.




## నర్సిపురం గ్రామంలో జన సునామీ సృష్టించిన బోనెల విజయ్ చంద్ర




శతఘ్ని న్యూస్: పార్వతీపురం నియోజకవర్గం, బాబు ష్యూరిటీ – భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమానికి నర్సిపురం విచ్చేసిన పార్వతీపురం నియోజకవర్గం ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి విజయ్ చంద్రకు జనసేన మండల అధ్యక్షురాలు ఆగూరు మణి ఆధ్వర్యంలో జనసేన రాష్ట్ర ప్రచార కార్యదర్శి బాబు పాలూరు, టిడిపి జిల్లా కార్యదర్శి గొట్టపు వెంకటనాయుడు బిజెపి జిల్లా అధ్యక్షులు ద్వారపురెడ్డి శ్రీనివాసరావు అధ్యక్షతన నర్సిపురం గ్రామంలో ప్రజలు మేళ తాళాలతో, డప్పు వాయిద్యాలతో మహిళలు ప్రజానీకం పూలమాలలు వేసి విజయ తిలకం దిద్ది మంగళ హారతులు పడుతూ ఘనస్వాగతం పలికిన నర్సిపురం ప్రజలు. అశేష జనవాహిని మధ్య ప్రచారరథంపై ప్రజలకు అభివాదం తెలుపుకుంటూ నర్సిపురం వీధిలో ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన వీరమహిళ బోనెల గోవిందమ్మ, ఖాతా విశ్వేశ్వరరావు, కర్రీ మణికంఠ, గుంట్రెడ్డి గౌరీ శంకర్, చందక అనిల్, రెడ్డి కరుణ, గొర్లు చంటి, అక్కేన భాస్కర్, అగ్గాల నవీన్, పైల శ్రీను, అన్న బత్తుల దుర్గాప్రసాద్, సంతు, పాత్ర పవన్, తాన చిన్న, పైలరాజు, బండపల్లి ప్రసాద్, నూకరాజు, సురేష్, సిరిపరపు గౌరీ శంకర్, బంటు సిరీస్, సోమేష్, జంబాడ శంకర్, మహేష్, సాయి, అలాగే సీతానగరం నుంచి మండల అధ్యక్షులు పాటి శీను, పోతుల శివశంకర్, సాయి కిరణ్, కడియం పూడి సత్యనారాయణ, యశ్వంత్ జనసేన, టిడిపి, బిజెపి నాయకులు, కార్యకర్తలు, వీరమహిళలు, జనసైనికులు పాల్గొన్నారు.

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

శుక్రవారం, 05 ఏప్రిల్ 2024


## అధికార వైసీపీ పార్టీ నుండి సునామిలా జనసేనలోకి చేరికలు



శతఘ్ని న్యూస్: నెల్లిమర్ల నియోజకవర్గ భోగాపురం మండలంలోని జనసేన పార్టీ ఆఫీసు ప్రాంగణంలో వైసీపీ పార్టీకి చెందిన ముఖ్య నేతలు మరియు వారి అనుచరవర్గం శ్రీమతి లోకం మాధవి ఆధ్వర్యంలో జనసేన పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వీరందరికీ పార్టీ కండువా కప్పి నెల్లిమర్ల నియోజకవర్గ ఉమ్మడి అభ్యర్థి అయిన శ్రీమతి లోకం మాధవి పార్టీలోకి సాదరంగా ఆహ్వానం పలికారు. వీరిలో ముఖ్య నాయకులు, నెల్లిమర్ల నియోజకవర్గంలో వెన్నుదన్నుగా వైసీపీకి నిలిచిన మాజీ సిఈసి మెంబెర్ కాకర్లపూడి శ్రీనివాసరాజు, భోగాపురం వైస్ ప్రెసిడెంట్ బలిపల్లి సత్తిబాబు, వార్డ్ మెంబెర్ గుండపు నానాజీ, అలాగే డెంకాడ మండలానికి చెందిన ఎక్స్ జడ్పిటిసి, ఎఫ్.ఎస్.సి.ఎస్ ఛైర్మన్ కంది సూర్యనారాయణ, ఎక్స్ ఎంపిటిసి కంది రాజు, అక్కివరం సిట్టింగ్ సర్పంచ్ కంది కిరణ్ కుమార్, ఏఎక్స్ సర్పంచ్, ఎంపీటీసీ, పిఏసిఎస్ డైరెక్టర్ మహంతి నరసి నాయుడు, మహంతి ప్రసాద్, మాజీ ప్రెసిడెంట్ కలిశెట్టి రమేష్, మహంతి చిన్నం నాయుడు, మహంతి ప్రభాకర్ రావు, గోవిందపురం ఎక్స్- ప్రెసిడెంట్ బల్లి రామలక్ష్మి, ఎక్స్ వైస్ ప్రెసిడెంట్ బలి అప్పలరాజు, పంటమాని లక్ష్మినారాయణ, పట్టేపు శ్రీనివాసరావు, కింతడ లక్ష్మి, బోనారి నాయుడు, సూది కొండ సంతోష్, మొంగము నరాయన రావు ఎక్స్ ఎంపీటీసీ, ఎక్స్ పూసపాటిరేగ మండల ప్రెసిడెంట్ మంతి శివ, ఎక్స్ వార్డ్ మెంబెర్ ఎం శశిరేఖ, వార్డ్ మెంబెర్ ఎన్ సూరమ్మ, కోప్పెర్ల సిట్టింగ్ ప్రెసిడెంట్ సంకబత్తుల సత్తిబాబు, లక్ష్మణ్ రావు, పతివాడ పంచాయతీకి చెందిన ఎక్స్ ప్రెసిడెంట్ పండదు, వార్డ్ మెంబెర్ వల్లే శ్రీరాములు మరియు తదితర నాయకులు జనసేన తీర్థం పుచ్చుకున్నారు. పార్టీలో జాయిన్ అయిన నాయకులు మాట్లాడుతూ శ్రీమతి లోకం మాధవి గెలుపే లక్ష్యంగా జనసేన పార్టీ తీర్థం పుచ్చుకున్నామని, గత ఐదేళ్లగా అధికార వైసిపి పార్టీ గాని స్థానిక ఎమ్మెల్యే బడికొండ అప్పలనాయుడు కానీ నెల్లిమర్ల నియోజకవర్గంలో ఎటువంటి అభివృద్ధి చేయలేదని, నాయకులకు విలువ ఇవ్వలేదని ఈ ఎన్నికల్లో కచ్చితంగా బడికొండ అప్పలనాయుడుని ఓడిస్తామని, శ్రీమతి లోకం మాధవిని అత్యధిక మెజారిటీతో గెలిపించుకుంటామని తెలియజేశారు. శ్రీమతి లోకం మాధవి సభను ఉద్దేశించి మాట్లాడుతూ ఇంతమంది నాయకులు ఈరోజు జనసేన పార్టీ తీర్థం పుచ్చుకోవడం ఎంతో ఆనందంగా ఉందని, వీరి రాకతో జనసేన పార్టీ మరింత పుంజుకుందని, ఒక మంచి కార్యం కోసం వచ్చిన అందరి నాయకులకు తను సాదర స్వాగతం తెలియజేస్తున్నానని జనసేన పార్టీలో తగిన గౌరవ మర్యాదలు ఎల్లప్పుడూ ఉంటాయని, నియోజకవర్గం అభివృద్ధి బాటలో పెట్టేలా, చదువుకున్న యువతకి ఉపాధి కల్పించేలా, రైతన్నకి మత్స్యకారులకి అండగా నిలబడేలా అందరూ కలిసికట్టుగా పనిచేద్దామని తెలియజేశారు.

## విసినిగిరి శ్రీనివాసరావును మర్యాదపూర్వకంగా కలిసిన కళా వెంకట్రావు

శతఘ్ని న్యూస్: చీపురుపల్లి నియోజకవర్గం, జనసేన-టిడిపి-బిజెపి పార్టీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కిమిడి కళా వెంకట్రావు, వారి తనయుడు కిమిడి రామ్ మల్లిక్ నాయుడుతో పాటు చీపురుపల్లి నియోజకవర్గం టిడిపి మండల పార్టీ అధ్యక్షులు సీనియర్ నాయకులు అందరూ కలిసి జనసేన పార్టీ ఇంచార్జ్ విసినిగిరి శ్రీనివాసరావు ఇంటికి వెళ్ళి మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. జనసేన మెరకముడదాం మండల పార్టీ అధ్యక్షులు రౌతు కృష్ణవేణి నాయుడు గుర్ల జనసేన మండల పార్టీ అధ్యక్షులు యడ్ల సంతోష్ ఇరువురిని శాలువాతో సత్కరించిన అనంతరం వీరమహిళలు హారతిని ఇచ్చి సాదరంగా ఆహ్వానం పలికారు. జనసేన పార్టీ తరఫున తమ సంపూర్ణ మద్దతును ప్రకటించడం జరిగింది. కిమిడి కళావెంకటరావు గెలుపే ధ్యేయంగా పనిచేస్తామని జనసేన సీనియర్ నాయకులు దంతులూరి రమేష్ రాజు జనసేన స్పోక్స్ పర్సన్ రేగిడి లక్ష్మణరావు జనసేన నాయకులు అట్టాడ కనికం నాయుడు శిడగం రామచంద్రరావు నూకరాజు జడ్డు ఆదినారాయణ కర్ణ కనకరాజు పిన్నింటి రాజు బి నాయుడు జనసైనికులు, వీర మహిళలు తమ మద్దతు తెలిపారు.




## పెంటపాడు గ్రామంలో పల్లెపోరు

శతఘ్ని న్యూస్: తాడేపల్లిగూడెం నియోజకవర్గం, పెంటపాడు మండలం, పెంటపాడు గ్రామంలో జనసేన – తెలుగుదేశం – భారతీయ జనతా పార్టీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి తాడేపల్లిగూడెం నియోజకవర్గ జనసేనపార్టీ ఇంచార్జ్ బొలిశెట్టి శ్రీనివాస్ ఐదవ రోజు పల్లెపోరులో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం ఇంచార్జ్ వలవల బాబ్జి, భారతీయ జనతా పార్టీ ఇంచార్జ్ ఈతకోట తాతాజీ మరియు నియోజకవర్గ జనసేన మరియు తెలుగుదేశం పార్టీ, బిజెపి పార్టీ నాయకులు, జనసైనికులు, కార్యకర్తలు, వీరమహిళలు పాల్గొన్నారు.



## సఖినేటిపల్లిలో దేవ వరప్రసాద్ ఎన్నికల ప్రచారం

శతఘ్ని న్యూస్: రాజోలు, జనసేన-తెలుగుదేశం-బిజెపి పార్టీలు బలపరిచిన ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి దేవ వరప్రసాద్ మరియు అమలాపురం పార్లమెంటరీ ఎంపి అభ్యర్థి గంటి హరీష్ మాధుర్ మొదటి విడత ఎన్నికల ప్రచార షెడ్యూల్లో భాగంగా గురువారం సఖినేటిపల్లి గ్రామం అయినవల్లి సత్యనారాయణ ఇంటి వద్ద అట్టహాసంగా ప్రారంభించబడింది. సఖినేటిపల్లి మండల తెలుగుదేశంపార్టీ ప్రధాన కార్యదర్శి తాడి సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జనసేన-తెలుగుదేశం-భారతీయ జనతా పార్టీల రాష్ట్ర జిల్లా మండల గ్రామ నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు, తెలుగు యువత పాల్గొన్నారు.



## గ్రామ స్థాయి సమావేశం



శతఘ్ని న్యూస్: సత్యవేడు నియోజకవర్గం, వరదయపాలెం మండలం, బతలవల్ల పంచాయతీ చేదులుపాకం గ్రామంలో గురువారం వరదయ్య పాల్లెం మండల అధ్యక్షులు అంబటి చిరంజీవి యాదవ్ అధ్వర్యంలో సంయుక్త కార్యదర్శి తడ పృధ్వీ అధ్యక్షతన జనసేన పార్టీ గ్రామ స్థాయి సమావేశం నిర్వహించడం జరిగింది. మండల అధ్యక్షుడు చిరంజీవి యాదవ్ మాట్లాడుతూ జనసేన-టీడీపీ-బిజెపి ఉమ్మడి అభ్యర్థి ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం మరియు ఎంపి అభ్యర్థి వరప్రసాద్ ని గెలిపించుకోవాలని చెప్పడం జరిగింది. మండలఉపాధ్యక్షుడు దేవళ్ళ తులసి రామ్ మాట్లాడుతూ యువత అందరూ ఉమ్మడి ప్రభుత్వాన్ని గెలిపించండి మీ భవిష్యత్ కి ఉమ్మడి ప్రభుత్వ గ్యారంటీ ఇస్తుంది. జనసేన-టీడీపీ-బిజెపి ఉమ్మడి అభ్యర్థి ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం, ఎంపి అభ్యర్థి వరప్రసాద్ లను గెలిపించుకోవాలని చెప్పడం జరిగింది. మండల ఉపాధ్యక్షురాలు టి.ఎస్.శీరిష మాట్లాడుతుఉ ప్రజా ప్రభుత్వాన్ని మనమంతాగెలిపించుకోవాలని జనసేన-తెలుగుదేశం-బిజెపి ఉమ్మడి అభ్యర్థిని గెలిచాలని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో వరదయ్యపాలెం, మండల నాయకులు ప్రధాన కార్యదర్శులు యంపళ్ళ వెంకటేష్, సంయుక్త కార్యదర్శులు ప్రసాద్, పృధ్వి, కార్యకర్తలు మునిరత్నం, సుభాష్, గోపి, అనిల్, సతీష్, మురళి, పచ్చయ్య, కుమార్, చరణ్, చలయ్య, ఈశ్వర్, మహేష్, గణేష్, వినోద్, మునిరాజ, సురేష్, సురేష్, సునీల్, విజయ్ భాస్కర్, నవీన్, చందు, సిసింద్రీ,సిద్దయ్య, రమణయ్య, చల్లయ్య, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

శుక్రవారం, 05 ఏప్రిల్ 2024







## మొగల్తూరు పట్టణంలో మన కోసం మన నాయకర్

శతఘ్ని న్యూస్: నరసాపురం నియోజకవర్గం, మొగల్తూరు పట్టణంలో నరసాపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బొమ్మిడి నాయకర్ మరియు వారి కుటుంబ సభ్యులు మన కోసం మన నాయకర్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మొగల్తూరులో డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేక ఇబ్బందులు పడుతున్నట్టు స్థానికులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొల్లాటి గోపీకృష్ణ, వలవల నాని, వాతాడి కనకరాజు, గుబ్బల మార్రాజు, గుబ్బల నాగరాజు, బొక్కా చంటి, కూనపరెడ్డి రామకృష్ణ, లక్కు బాబీ, బళ్ల చంటి, పాలా రాంబాబు, నిప్పులేటి తారకరామారావు, అందే దొరబాబు, ఉప్పులూరి రాంబాబు, దాసరి కృష్ణాజి, ముక్కు గిరి, పోలిశెట్టి నళిని, అంబటి అరుణ, ఏలుబండి సత్య, సింధు, వాటాల దుర్గరాజు, అందే కొండ, పులపర్తి రమేష్, దాసరి బాబీ, చిగటపు నాగబాబు, తిరుమాని బన్నీ, పాము శ్రీధర్, వెలిది స్వామి, ఆలపాటి మోహన్, గణేశులు శివ, కత్తుల నాయుడు, బండి ముత్యాలారావు, దూసనపూడి అంజి, బొలిసెట్టి బన్ను, పుప్పాల సాయి, కొర్లపాటి క్రాంతి, గంగా పవన్, పొన్నమండ ముత్యాలరావు, గజ్జరపు మురళి, వాటాల రామారావు మరియు నియోజకవర్గ జనసేన, టీడీపీ, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు, వీర మహిళలు పాల్గొన్నారు.

## టిడిఆర్ స్కాంపై అభినయ్ రెడ్డి బహిరంగ చర్చకు రావాలని కీర్తన సవాల్



శతఘ్ని న్యూస్: అనంతపురం, వాలంటీర్లు లేకుండా సామాజిక పింఛన్లు పంచలేని నిస్సహాయ స్థితిలో రాష్ట్ర ప్రతిరుపతి, టిడిఆర్ స్కాంపై అభినయ్ రెడ్డి బహిరంగ చర్చకు రావాలని జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి కీర్తన సవాల్ విసిరారు. ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో అభివృద్ధి మంత్రం జగన్ జపిస్తే తిరుపతిలో అభినయ్ రెడ్డి జపిస్తున్నారు. డిప్యూటీ మేయర్ గా ఉన్న అభినయ్ రెడ్డి మేయర్ ను డమ్మీ చేసి అంతా తానై చక్రం తిప్పుతున్నారుమాస్టర్ బ్లాస్టర్ రోడ్లు పేరిట 2వేల కోట్ల స్కాం కు అభినయ్ రెడ్డి పాల్పడ్డారు. 17 మాస్టర్ ప్లాన్ రోడ్లు వల్ల 1121మంది భూమి కోల్పోయారు. వీరిలో 868మందికి మాత్రమే టిడిఆర్ బాండ్లు పొందేందుకు అర్హులుగా తేల్చారు. 373 మందికి మాత్రమే టిడిఆర్ బాండ్లు ఇచ్చారు. ఇంకా 495మందికి ఇంకా టిడిఆర్ బాండ్లు ఇవ్వలేదు. ఇచ్చిన 373 మందికి నాలుగు వేల కోట్లు ఇచ్చారు. నాలుగు వేల కోట్లలో రెండు వేల కోట్లు స్కాంకు అభినయ్ రెడ్డి పాల్పడ్డారు. వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు లబ్ది చేకూరేలా రోడ్లు వేశారు. తమ అవినీతికి రిజిస్ట్రేషన్ శాఖ ను అభినయ్ రెడ్డి వాడుకున్నారు. మాస్టర్ ప్లాన్ రోడ్లు వెళ్ళే ప్రాంతాల్ని కమర్షియల్ ఏరియాగా చూపి స్కాంకు పాల్పడ్డారు. భూములు కోల్పోయిన వారికి రిజిస్ట్రేషన్ వాల్యూ కన్నా తక్కువ మొత్తం ఇచ్చి కోట్లలో దోపిడీ చేశారు. ప్రజలు రోడ్ల వెనుక స్కాం కు సంభందించిన సాక్ష్యాలు ఇచ్చారు. స్కాంపై అభినయ్ రెడ్డి బహిరంగ చర్చకు రావాలి. తన బినామీలతో అభినయ్ రెడ్డి స్కాం కు పాల్పడ్డారు. అభివృద్ధి పేరిట అవినీతికి పాల్పడుతున్న అభినయ్ రెడ్డి తీరును ప్రజలు గమనించాలి. త్వరలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం రావడం ఖాయం. ప్రభుత్వం వస్తానే టిడిఆర్ బాండ్ల స్కాం పై విచారణ చేసి శిక్ష పడేలా చేస్తాం. ప్రజలు రానున్న ఎన్నికల్లో అభినయ్ రెడ్డిని ఓడించి బుద్ధి చెప్పాలని జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి కీర్తన అన్నారు.ముగించవచ్చు ఇది కూడా చేతకాక జనసేన-టిడిపి-బిజెపి కూటంపై నిందలు వేస్తూ రాజకీయ లబ్ధి పొందాలనే దురుద్దేశం అని స్పష్టంగా అర్ధం అవుతుందని అనంతపురం జిల్లా జనసేన ఉపాధ్యక్షులు లాయర్ కుంటిమద్ది జయరాం రెడ్డి అన్నారు.

## జగన్మోహన్ రెడ్డి దుర్మార్గపు ఆలోచనలని తీవ్రంగా ఖండిస్తున్నాం: కుంటిమద్ది జయరాం రెడ్డి



శతఘ్ని న్యూస్: అనంతపురం, వాలంటీర్లు లేకుండా సామాజిక పింఛన్లు పంచలేని నిస్సహాయ స్థితిలో రాష్ట్ర ప్రభుత్వం పాలన సాగుతున్నందుకు మీకు సిగ్గనిపించడం లేదా జగన్ మోహన్ రెడ్డి? మీరు రాష్ట్ర ముఖ్యమంత్రిగా పాలన చేయడానికి అనర్హుడువి అని ఈ సంఘటన ద్వారా తేటతెల్లమైపోయింది. రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా ప్రభుత్వ శాఖలకు ప్రత్యామ్నాయ వ్యవస్థలను తయారు చేస్తూ సిగ్గు ఎగ్గు లేకుండా ఐదేళ్లు పాలన సాగించారు? వైసిపి ప్రభుత్వం విధివిధానాలలో లోపాలని సరిదిద్దే క్రమంలో రాష్ట్ర ఎన్నికల సంఘం తీసుకున్న నిర్ణయాలని జనసేన-బిజెపి-టిడిపి కూటమికి ఆపాదిస్తూ, వచ్చే ఎన్నికల్లో లబ్ధి పొందాలని శవ రాజకీయాలు చేస్తున్న వైసిపి ప్రభుత్వం. వచ్చే ఎన్నికల్లో ఏదో విధంగా మరలా ప్రభుత్వాన్ని స్థాపించాలని దురుద్దేశంతో జగన్మోహన్ రెడ్డి దుర్మార్గపు ఆలోచనలని తీవ్రంగా ఖండిస్తున్నాం. కోడి కత్తి, వివేకానంద రెడ్డి హత్య సంఘటనలను ఒక పథకం ప్రకారం అమలు చేసి జగన్మోహన్ రెడ్డి స్వార్ధ రాజకీయ ప్రయోజనాల కోసం రాష్ట్ర రాష్ట్ర ప్రజలకు ఇబ్బందిగా అమలు చేయలేని హామీలు ఇచ్చి ప్రజలను మభ్యపెట్టి 2019 ఎన్నికల్లో అధికారంలోకి వచ్చిన విధంగానే, నేడు సామాజిక పింఛన్లు లబ్ధిదారులకి అందించలేక శవ రాజకీయాలు చేస్తూ 2024 లో అధికారంలోకి రావాలని దురుద్దేశంతో వైసిపి ప్రభుత్వం ఆడుతున్నది వికృత క్రీడా అని రాష్ట్ర ప్రజలకు స్పష్టంగా అర్ధమైంది. ఒకవైపు సామాజిక పించను లబ్ధిదారులకు పింఛను డబ్బులు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వ ఖజానాలో డబ్బు లేదు ? మరోవైపు సరైన యంత్రాంగం లేక నిస్సహాయ స్థితిలో వైసిపి ప్రభుత్వం పాలన సాగుతూ ఉంది. జగన్మోహన్ రెడ్డి మీకు సూటిగా ప్రశ్నిస్తున్నాం వాలంటరీలకు నెలకు కేవలం 5000 రూపాయలు ఇచ్చి శ్రమ దోపిడీ చేస్తున్నది వాస్తవం కాదా? ఎందుకు మీ ఐదేళ్ల ప్రభుత్వ పాలనలో వాలంటరీలకు ఉద్యోగ భద్రత కల్పించలేకపోయారు? సమాధానం చెప్పగలరా? ఎందుకు వాలంటరీలకు వారి ప్రతిభకు, చదువుకు తగిన ఉపాధి అవకాశాలు కల్పించలేకపోయారు? వాలంటరీలకు తీరని అన్యాయం చేసిన ద్రోహి మీరు? వాలంటరీ గురించి మాట్లాడే అర్హత మీకు లేదని ఈ సందర్భంగా స్పష్టంగా తెలియజేస్తున్నాం. వాలంటరీ సోదరులారా అర్ధం చేసుకోండి వైసిపి ఆడుతున్న మైండ్ గేమ్ ట్రాప్ లో పడకండి వాస్తవాలు తెలుసుకొని ముందుకు సాగండి. దేశ చరిత్రలోనే అద్భుతమైన రాష్ట్ర సచివాలయ వ్యవస్థని నడుపుతున్నామని గొప్పలు చెప్పుకునే మీరు దాదాపు ఒక లక్ష 35 వేల సచివాలయ సిబ్బంది ఉన్నారు, దాదాపు 15 వేల సచివాలయ ఆఫీసులు ఉన్నాయి, రాష్ట్రవ్యాప్తంగా 65 లక్షల 92 వేల సామాజిక పింఛను లబ్ధిదారులు ఉన్నారు, అంటే ఒక కార్యాలయ పరిధిలోకి కేవలం 439 మంది లబ్ధిదారులు మాత్రమే ఉన్నారు, 49 మందికి ఒక సచివాలయ ఉద్యోగి చేత పింఛను అందించలేరా? సచివాలయ పరిధి కూడా కేవలం రెండు మూడు కిలోమీటర్ల పరిధిలోనే ఉంటుంది. ఇంటింటికి పంపిణీ చేసిన కేవలం ఒకటి రెండు రోజుల్లో ముగించవచ్చు ఇది కూడా చేతకాక జనసేన-టిడిపి-బిజెపి కూటంపై నిందలు వేస్తూ రాజకీయ లబ్ధి పొందాలనే దురుద్దేశం అని స్పష్టంగా అర్ధం అవుతుందని అనంతపురం జిల్లా జనసేన ఉపాధ్యక్షులు లాయర్ కుంటిమద్ది జయరాం రెడ్డి అన్నారు.

## శ్రీరామ్ నగర్లో సంకల్ప యాత్రను నిర్వహించిన బడేటి చంటి

శతఘ్ని న్యూస్: ఏలూరు, రానున్న సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు చంద్రబాబుకు పట్టం కట్టేందుకు సిద్దంగా ఉన్నారని ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గ జనసేన-టిడిపి-బీజేపీ ఉమ్మడి అభ్యర్ధి బడేటి చంటి పేర్కొన్నారు. ఏలూరు 24,25 వ డివిజన్లో గురువారం నిర్వహించిన ప్రజా సంకల్పయాత్రలో ఆయన పాల్గొన్నారు. ప్రతి ఇంటికి వెళ్ళి టిడిపి అధినేత చంద్రబాబు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాల గురించి వివరించారు. తన విజయానికి సహకరిస్తే ఏలూరు నగరంలో సమస్యలన్నింటినీ పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఎల్లప్పుడు ప్రజలకు అందుబాటులో ఉంటూ వారికి ఏ అవసరం వచ్చినా తన స్థాయిలో తీర్చేందుకు కృషిచేస్తానని చెప్పారు. అనంతరం బడేటి చంటి మాట్లాడుతూ ఏలూరు నగరంలో గతంలో టిడిపి హయాంలో జరిగిన అభివృద్ధి తప్ప గడిచిన ఐదేళ్ళలో ఎమ్మెల్యే ఆళ్ళ నాని చేసిన అభివృద్ధేమీ లేదని ఆరోపించారు. 24వ డివిజన్లో రోడ్లన్నీ దివంగత బడేటి బుజ్జి హయాంలోనే వేసినట్లు స్థానికులు తెలుపుతున్నారని, అంతేకాకుండా స్థానిక ప్రజల సమస్యలు పరిష్కరించే విషయంలో కూడా ఎమ్మెల్యే దారుణంగా విఫలమయ్యారని ఆయన ధ్వజమెత్తారు. రానున్న ఎన్నికల్లో వైసిపి ఘోర ఓటమి పాలవుతుందని ముందే గుర్తించిన సైకో జగన్ పింఛన్ల పేరిట కొత్త డ్రామాకు



తెరతీశారని మండిపడ్డారు. రాష్ట్ర ఖజానా ఖాళీ చేసిన జగన్ పింఛన్లు పంపిణీ చేసేందుకు డబ్బులు లేక టిడిపి.పై దుష్ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. కూటమి అధికారంలోకి రాగానే ప్రతినెలా 1వ తేదీన లబ్ధిదారులకు ఇళ్ళకు వచ్చి 4వేల రూపాయల పెన్షన్ సొమ్ము అందజేస్తామని ఆయన హామీ ఇచ్చారు.. తన తండ్రి చావుకు సంబంధించి పూర్తిస్థాయి బహిరంగ చర్చకు రావాలని డాక్టర్ సునీత విసిరిన సవాల్ను సీఎం జగన్ స్వీకరించి, వాస్తవాలను ప్రజలకు తెలియజేయాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ప్రజాకంతక పాలన సాగిస్తున్న జగన్కు తగిన బుద్ది చెప్పేందుకు ప్రజలందరూ సిద్ధమయ్యారని, త్వరలో జరిగే ఎన్నికల్లో వైసిపి అభ్యర్థులకు డిపాజిట్లు కూడా దక్కవని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాల్లో ఉన్న తెలుగుదేశం పార్టీల నాయకులతో పాటు జనసేన పార్టీ నాయకులు దోనేపూడి లోవరాజు,సరిది రాజేష్, బొత్స మధు, గౌరీ శంకర్, నాకల సాయి, జనసేన రవి, ఎట్రించి ధర్మేంద్ర, ఎమ్.డి.ప్రసాద్, కూనిశెట్టి మురళి, వెంకట రమణ, మేకా సాయి, అరవింద్, శ్రీరామ్, సోంబాబు, బుద్ధా నాగేశ్వరరావు, కొణికి మహేష్, వాసా సాయి, నారాయణ కాళిదాసు, వాసు నాయుడు, గొడవర్తి నవీన్, కురెళ్ళ భాస్కర్, వీర మహిళలు కావూరి వాణిశ్రీ, తుమ్మపాల ఉమా దుర్గ, గుదే నాగమణి 24, 25, 26 వ డివిజన్ల టీడీపీ ఇంచార్జీలు కడియాల విజయలక్ష్మి, మట్టా రంజిత్, చేకూరి గణేష్, టీడీపీ డివిజన్ నాయకులు ఆళ్ళ మోహన్, గణేష్, కావూరి జిన్నా, వేమూరి శ్రీధర్, కానాల శ్రీనివాస్, మాజీ ఎంపీపీ లంకపల్లి మాణిక్యాలరావు, సోమిశెట్టి రాము మరియు టీడీపీ నాయకులు జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.